
డాక్టర్స్‌లేన్‌లో ఏర్పాటు చేసిన దుకాణం


ఆకట్టుకుంటున్న మంకీక్యాపులు, గ్లౌజ్‌లు

వెచ్చని నేస్తాలు


శివాజీచౌక్‌లో..


మహిళల స్వెట్టర్లు

రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లావాసులు గజగజ వణుకుతున్నారు. చలితీవ్రత పెరగడంతో ఉన్నిదుస్తులకు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్, ఓల్డ్ బస్టాండ్, డాక్టర్స్‌లేన్‌లో పలువురు రాజస్తాన్ నుంచి వచ్చి స్వెట్టర్ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల కోసం మంకీ క్యాప్‌లు, అన్నిరకాల స్వెట్టర్లు, చేతిగ్లౌస్‌లు, జర్కిన్లు, దుప్పట్లు, రగ్గులు శాలువాలు అందుబాటులో ఉంచారు. వీటి ప్రారంభ ధర రూ.200 నుంచి ఉందని..అన్ని వర్గాల అభిరుచులకు అనుగుణంగా వివిధ డిజైన్లు తీసుకొచ్చి నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్


చిన్నారుల మంకీ క్యాప్‌లు

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను నమ్మొద్దు

- అభివృద్ధి కొనసాగేందుకు కారు గుర్తుకు ఓటేయండి
- ఇంటింటికీ బీఆర్‌ఎస్ పథకాలను అందించాం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి


నిర్మల్‌లోని రవినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్‌టౌన్: ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మాటలు నమ్మి ఆగం కావొద్దని.. అభివృద్ధి కొనసాగేందుకు కారు గుర్తుకు ఓటేయాలని నిర్మల్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ చేసిందేం లేదని.. ఇంటింటికీ బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రవినగర్, శాస్త్రినగర్, ఆస్రాకాలనీ, జీఎన్‌ఆర్ కాలనీ, గాయత్రిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో నిర్మల్ జిల్లా ఏర్పడిందన్నారు. ప్రస్తుత బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా పని చేసినా నిర్మల్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. నిర్మల్ నియోజకవర్గంలో సుమారు 800 ఆలయాలను కట్టించామని పేర్కొన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్‌కు అధికారం ఇవ్వాలని కోరారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము, రాంచందర్, శేషారెడ్డి, నర్సాగౌడ్, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మంత్రి ఐకేరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని రైతుబంధు మండలాధ్యక్షుడు సాతం గంగారం అన్నారు. సోమవారం మండలంలోని రాచాపూర్‌లో నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఉప సర్పంచ్ ముత్యం ఉన్నారు.

సోన్: ఎమ్మెల్యేగా ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని గంజాల్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్యనారాయణ గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మోహినొద్దీన్, మల్లయ్య, మహేందర్, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దిమ్మదుర్తిలో..

మామడ: మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందతుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో రాంకిషన్ రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాత కోసం మనుమడు, మనుమరాలు..

నిర్మల్‌టౌన్: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి తన మనుమడు, మనుమరాలితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిర్మల్‌లోని రవినగర్, ఆస్రా కాలనీల్లో మంత్రి అయిన తాతతో కలిసి ఆయన మనుమడు, మనురాలు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ పథకాలను వివరించారు.


ప్రచారంలో మంత్రి, మనుమడు, మనుమరాలు


సోన్ : గంజాల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


మామడ: దిమ్మదుర్తిలో ప్రచారం చేస్తున్న నేతలు

క్లుప్తంగా

బీఆర్‌ఎస్ ప్రచారంలో వాగ్వాదం..!

భైంసాటౌన్: పట్టణంలోని భట్టిగల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ క్రమంలో పట్టణంలోని భజరంగ్‌దళ్ యూత్ మండపం వద్ద స్థానిక యువకులు కొందరు బీఆర్‌ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. గతంలో భైంసాలో జరిగిన ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించనివారు ఎందుకు వస్తున్నారంటూ నిలదీశారు. దీంతో పోలీసులు వచ్చి జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

'కాంగ్రెస్ వస్తేనే అభివృద్ధి'


కేక్ కట్ చేస్తున్న నారాయణరావు పటేల్

కుంటాల: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరావు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని కుంటాల, అంబకంటి, ఓలా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తన అభిమానుల నడుమ 65వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, అఖిలేష్‌పటేల్ యాదవ్, జుట్టు లక్ష్మణ్, భోజారాం పటేల్, ఆనందరావు పటేల్, ప్రకాశ్‌గౌడ్, పోశెట్టి, మోతిలాల్ పటేల్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఆ పార్టీ నాయకులు ఓటర్లకు వివరించారు. అనిల్ జాదవ్, బంక బాబు, జావెద్‌ఖాన్, బషీర్ ఉన్నారు.

రేపు అడెల్లిలో వేలం

సారంగపూర్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద నిర్వహించే షామియానాలు, వంటపాత్రలు అద్దెకు ఇచ్చే దుకాణ నిర్వహణకు ఈనెల 29న బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జి ఈఓ రవికిషన్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వ్యాపారులు తమ ఆధార్ జిరాక్సుతోపాటు రూ.75వేల ధరావత్తు సొమ్ము చెల్లించాలని సూచించారు.

నేటి సాయంత్రం నుంచి వైన్స్‌లు బంద్

నిర్మల్‌టౌన్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు వైన్స్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు బంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సంపత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి విధిగా వైన్సులను మూసేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం నో స్టాక్..!

కుంటాల: మండలంలోని పలు గ్రామాల్లో వైన్స్‌ల వద్ద స్టాక్ లేదని సోమవారం బోర్డులు పెట్టడంతో మద్యం ప్రియులు దు కాణాలకు వచ్చి నిరాశతో వెనుదిరిగారు. ప్రభుత్వం ఆగస్టు 19న మద్యం దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా పలువురు దక్కించుకున్నారు. డిసెంబర్ 1న దుకాణాలను దక్కించుకున్న కొత్త యజమానులకు అప్పజెప్పనున్నారు.


కల్లూర్ వైన్స్‌లో నో స్టాక్ బోర్డులు

భరోసా కల్పించేందుకే కవాతు


కడెంలో కవాతు చేస్తున్న జవాన్లు


భైంసారూరల్: చింతల్‌బోరిలో పోలీసుల కవాతు

నిర్మల్‌టౌన్: ధైర్యంగా ఓటేయాలని ప్రజల్లో భరోసా కల్పించేందుకే పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ పురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో బీఎస్‌ఎఫ్ జవాన్లతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణ ఎస్సైలు సుమలత, రాజేశ్వర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

భైంసారూరల్: ఓటుహక్కును వినియోగించుకోవాలని భైంసారూరల్ సీఐ నైలు అన్నారు. మండలంలోని చింతల్‌బోరిలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్, పోలీసులు ఉన్నారు.

కుంటాల: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన సూర్యాపూర్, ఓల, కుంటాల, కల్లూర్ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. గంగాధర్, సవిత, శ్యామ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట, గొడిసిర్యాల, గోండుగూడ, బుట్టాపూర్, మున్యాల, భూత్కూర్, దస్తురాబాద్ గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ జవాన్లతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్సై ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఖానాపూర్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పోలీసులు బీఎస్‌ఎఫ్ జవాన్లతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్సై లింబాద్రి మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు సాగేలా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

కడెం: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అంబారిపేట్ తదితర గ్రామాల్లో సోమవారం బీఎస్‌ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని ఎస్సై రాజు పిలుపునిచ్చారు.

'బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి'

కుభీర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ముధోల్ ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం కుభీర్‌లోని పాత బస్టాండ్ వద్ద ప్రచారం నిర్వహించారు. రాజేశ్వర్, శంకర్, అనిల్, సాయినాథ్ ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, కుంటాల, అంబకంటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, గజ్జారాం, వెంకటేశ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


కుభీర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

లోకేశ్వరం: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గంగాధర్, మురళీధర్‌రెడ్డి, నర్సారెడ్డి, కపిల్ ఉన్నారు.

'కుల రాజకీయాలు సహించం'

భైంసాటౌన్: జాతి విచ్ఛిన్నం చేసే కుల రాజకీయాలను సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం భైంసాలోని అన్నాబావు సాఠే భవనం వద్ద మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోదీ మద్దతు తెలిపారన్నారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుతో మాదిగ సామాజికవర్గం బీజేపీకి మద్దతు తెలుపుతుందన్నారు. కానీ నియోజకవర్గ అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న ఉత్తం బాలేరావు తన స్వార్థ రాజకీయాల కోసం బీఆర్‌ఎస్ తరఫున అన్నాబావు సాఠే మనవడు సచిన్ సాఠేతో ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు మద్దతు ఇవ్వలేదని.. మందకృష్ణ పిలుపు మేరకు మాదిగలంతా బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తుకారాం, నందకుమార్, ఆనంద్, రాంచందర్, కత్తిబాబు, సాయిచంద్, దిగంబర్ ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం


ఆలయంలో భక్తులు


పూజలు చేస్తున్న పండితులు

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పండితులు చక్రపాణి నర్సింహమూర్తి, నిమ్మగడ్డ సందీప్‌శర్మ ఆధ్వర్యంలో రథయాగం, రథబలి, ఆకాశదీపోత్సవంతోపాటు పలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తరలి రాగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆలయాల్లో పూజలు

కుంటాల: కార్తీకమాసం పురస్కరించుకొని కుంటాలలోని శ్రీ మహాదేవుని, శ్రీ ఉమామహేశ్వర, ఓలా శివాలయం, సూర్యాపూర్ శ్రీ రాజ రాజేశ్వర ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తులసి కోటలను అలంకరించి తులసి కల్యాణం జరిపించారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లితోపాటు తదితర గ్రామాల్లో ప్రత్యే పూజల అనంతరం తులసీమాతకు కల్యాణం జరిపించారు. అనంతరం ముత్తయిదువులకు వాయినాలు అందజేశారు.

30న మహా పడిపూజ

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈనెల 30న ఆగమ ప్రతిష్ఠ, జ్యోతిష్యశాస్త్ర, బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేశ్‌శర్మ, బ్రహ్మశ్రీ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించే అష్టాదశ వర్ష అభివృత స్నాన మహా పడి పూజ విజయవంతం చేయాలని నరికేళ గురుస్వామి కడార్ల హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో అయ్యప్ప స్వాములతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. సంకష్టహర చతుర్థి రోజున నిర్వహించే పూజకు భక్తులు తరలిరావాలని కోరారు.

తెలంగాణ వస్తే బతుకులు బాగుపడుతాయనుకున్నాం

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయనుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందని నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కనకాపూర్, వడ్యాల్, తిర్పెల్లి, లక్ష్మణచాంద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీని గెలిపిస్తే గింజ తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రమేశ్, ఎంపీటీసీ నర్సారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ముత్తన్న, రాంరెడ్డి, నాగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సోన్: నిర్మల్ ఎమ్మెల్యేగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని గంజాల్ గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపసర్పంచ్ బి.గంగయ్య ఆధ్వర్యంలో బీజేపీ మేనిఫెస్టో, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సందుగారి నవీన్, వార్డు సభ్యులు నాగరాజ్, జక్క ముత్తన్న, గంగాధర్, సాగర్, సాయికృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


లక్ష్మణచాందలో మాట్లాడుతున్న మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణచాంద: నిర్మల్ ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో సోమవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వచ్ఛందంగా మహిళలు, యువత వచ్చి వీధుల్లో ప్రచారం చేశారు. రమణ, సాగర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండల కేంద్రంలో యువసేన యూత్‌కు చెందిన 25 మంది బీజేపీలో చేరారు. వారికి ఎంపీపీ పద్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహేశ్వర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి, అడ్వాల రమేశ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామానికి చెందిన ఎస్సీలు 150 మంది జిల్లా కేంద్రంలోని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాసంలో బీజేపీలో చేరారు. వారికి మహేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో బీజేపీ మండల ఇన్‌చార్జి భూపాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు నాగుల రాజ్‌కుమార్, నాయకులు శనిగారపు అఖిల్, నరేశ్, సాయన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


చామన్‌పెల్లిలో ప్రచారానికి వచ్చిన గ్రామస్తులు


సోన్ : గంజాల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్

జన్నారం: ఈఎన్నికల్లో ఆశీర్వదిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. మండలంలోని చింతగూడ, తపాలాపూర్, మహ్మదబాద్, రోటిగూడ, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్ల డబ్బులు విడతల వారీగా రూ. 5 వేల వరకు పెంచుతామన్నారు. సిలిండర్‌ను రూ.400కు తగ్గిస్తామని, రైతుబంధు రూ.16 వేల వరకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, బుచ్చన్న, శంకర్, లక్ష్మన్, జాడి గంగాధర్, రవి పాల్గొన్నారు.


జన్నారం: ప్రచారం చేస్తున్న జాన్సన్ నాయక్

ఖానాపూర్: కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు తర్లపాడ్ గ్రామంలోని ఓంకారేశ్వర ఆలయాల్లో ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.వారి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


ఖానాపూర్: తర్లపాడ్‌లో జాన్సన్ పూజలు

ఖానాపూర్ ఎమ్మెల్యేగా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఈవీఎంలపై ఓటు వేసే విధానంపనై అవగాహన కల్పించారు.

'అవినీతి రహిత పాలన అందిస్తా'

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ నియోజకవర్గ ప్రజలు పవిత్రంగా భావించే బంగల్‌పేట్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేస్తున్న.. ఇక్కడి ప్రజలకు అవినీతి రహిత పారదర్శకమైన పాలన అందిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు అన్నారు. సోమవారం అమ్మవారిని దర్శించుకుని ప్రమాణం చేశారు. ఆయన మాట్లాడుతూ ఓటేసి గెలిపిస్తే బంధుప్రీతి లేకుండా ప్రజలకు సుపరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

నిర్మల్‌చైన్‌గేట్: అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్, బేస్తవారిపేట్, వెంకటాద్రిపేట, కురన్నపేట్ కాలనీల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీహరిరావు కూతురు మాధురి విద్యానగర్, ఆదర్శనగర్, సోఫీనగర్‌లో ప్రచారం చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని తిర్పెల్లిలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, రవి ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని స్వర్ణలో సోమవారం వివిధ గ్రామాల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


నిర్మల్‌లో మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావు

'బీజేపీని అధికారంలోకి తేవాలి'


పుస్పూర్‌లో మాట్లాడుతున్న రామారావ్

కుభీర్: దేశం సురక్షితంగా ఉండాలంటే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ ముధోల్ అభ్యర్థి పవార్ రామారావ్ పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని జీబుఅడ్డాలో నిర్వహించిన రోడ్డు షోలో మాట్లాడారు. రాజేశ్‌బాబు, గంగాశేఖర్, దత్తాత్రి, వెంకట్రావ్, గులాబ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్, లోకేశ్వరం గ్రామాల్లో రామారావు పటేల్ ప్రచారం నిర్వహించారు. రాజేశ్‌బాబు, నర్సారెడ్డి, సాయన్న ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, మాజీ ఎంపీపీ అరుణ రమణారావు, వెంకట్‌రావు, రమేశ్‌రావు, గజేందర్, రమేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.